ప్రారంభోత్సవానికి సిద్ధం


ప్రారంభోత్సవానికి సిద్ధమైన పీఏసీఎస్ భవనం


కార్యాలయం లోపలి భాగం

- రూ. 30లక్షలతో పీఏసీఎస్ భవన నిర్మాణం
- నేడు ప్రారంభించనున్న ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య

ఆత్మకూరు(ఎం): మండల కేంద్రంలో నిర్మించిన ప్రాథమిక వ్యవసాయ పరపతి సహకార సంఘం (పీఏసీఎస్)నూతన కార్యాలయ భవనం ప్రారంభోత్సవానికి సిద్ధమైంది. ప్రస్తుతం ఉన్న కార్యాలయ భవనం భవనంలో సరైన వసతులు లేకపోగా గదులు చిన్నవిగా ఉండడంతో ఇబ్బందులు ఎదురవుతున్నాయి. దీంతో పీఏసీఎస్ ఆధ్వర్యంలో నూతన కార్యాలయ భవనం కోసం రూ. 30లక్షలను మంజూరు చేశారు. ఈ నిధులతో గతేడాది క్రితం చేపట్టిన నిర్మాణ పనులు ఇటీవల పూర్తయ్యాయి. నూతన భవనాన్ని బుధవారం ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య ప్రారంభించనున్నారు.

ఆధునిక హంగులతో..

పీఏసీఎస్ భవనాన్ని ఆధునిక హంగులతో నిర్మించారు. పీఏసీఎస్ చైర్మన్ చాంబర్, పాలక వర్గ కమిటీ సభ్యుల సమావేశ హాల్, సీఈఓ కార్యాలయంతో పాటు గోదాము కార్యకలాపాలు నిర్వహించే సిబ్బందికి అనుకూలంగా భవనాన్ని నిర్మించారు.

మెరుగైన సేవలు అందజేస్తాం



మండల కేంద్రంలో ప్రాథమిక వ్యవసాయ సహకార బ్యాంక్ పరపతి సంఘం నూతన భవనాన్ని ఆధునిక హంగులతో నిర్మించాం. నూతన భవనాన్ని నేడు ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య ప్రారంభించనున్నారు. ప్రారంభోత్సవాన్నికి అన్ని ఏర్పాట్లు పూర్తి చేశాం. రైతులకు మరిన్ని మెరుగైన సేవలు అందించేందుకు కృషి చేస్తున్నాం.

– జిల్లాల శేఖరరెడ్డి, పీఏసీఎస్ చైర్మన్, ఆత్మకూరు(ఎం)

రైతులకు చేయూత..

పీఏసీఎస్‌లో ప్రస్తుతం 8వేల మంది రైతులు సభ్యులుగా ఉన్నారు. పీఏసీఎస్ పరిధిలో 27 గ్రామాల్లో సేవలందుతున్నాయి. రైతులకు అన్ని రకాల రుణాలు అందించి వారికి పీఏసీఎస్ ద్వారా చేయూతనందిస్తుంది. ప్రతి ఏటా పంట సీజన్‌లలో 15 ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి లక్షల క్వింటాళ్ల ధాన్యాన్ని సేకరిస్తుంది. ప్రస్తుతం పీఏసీఎస్ రూ. 2కోట్ల లాభాలతో నడుస్తుంది. పీఏసీఎస్‌లో అప్పు తీసుకున్న రైతులు, సభ్యులు అకాల మృతి చెందినట్లయితే రూ. 10వేల వరకు ఆర్థికసాయం అందజేస్తున్నారు.

రామన్నపేట ప్రజల గోడు వినాలి : చిరుమర్తి


ధాన్యాన్ని పరిశీలిస్తున్న మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య

రామన్నపేట : మండలంలో అంబుజా సిమెంట్ పరిశ్రమ ఏర్పాటుపై ప్రజల గోడును సీఎం వినాలని మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య అన్నారు. మంగళవారం రామన్నపేట, కొమ్మాయిగూడెం గ్రామాల్లోని ధాన్యం కొనుగోలు కేంద్రాలను బీఆర్ఎస్ నాయకులతో కలిసి సందర్శించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. మూసీ ప్రక్షాళనకు బీఆర్ఎస్ వ్యతిరేకం కాదని.. పునరుజ్జీవం పేరుతో లక్షలకోట్ల ప్రజాధనాన్ని లూటీ చేసే ప్రయత్నాన్ని వ్యతిరేకిస్తున్నామన్నారు. జిల్లా పర్యటన కంటే ముందే అంబుజా సిమెంట్‌పరిశ్రమ ఏర్పాటు ప్రతిపాదనను రద్దు చేయకుంటే ప్రజలతో కలిసి సీఎం పర్యటనను అడ్డుకుంటామని హెచ్చరించారు. ఆయనవెంట పార్టీ మండల ప్రధానకార్యదర్శి పోచబోయిన మల్లేశం, రాములు, నర్సింహ, వేమవరపు సుధీర్‌బాబు, అశోక్, బ ద్దుల ఉమారమేష్, మల్లేశం, ఆమేర్, ఎజాజ్, జాడ సంతోష్, బొడ్డు అల్లయ్య, రాము, శ్రీధర్, రాజు, నరేష్ ఉన్నారు.

భక్తిశ్రద్ధలతో నాగుల చవితి


పుట్ట వద్ద పూజలు చేస్తున్న భక్తులు

చౌటుప్పల్ : చౌటుప్పల్‌లో నాగుల చవితి వేడుకలను మంగళవారం భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. శివాలయంలో శివలింగానికి, నాగదేవత విగ్రహాలకు భక్తులు పాలాభిషేకాలు చేశారు.

యాదగిరిగుట్ట: యాదగిరిగుట్ట పట్టణంలో మంగళవారం నాగుల చవితి వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. యాదాద్రి ఆలయానికి వెళ్లే మొదటి ఘాట్ దారిలో ఉన్న పుట్టను పసుపు, కుంకుమ, పూలతో అలంకరించారు. పుట్టలో పాలు పోసి పూజలు చేశారు.

క్లుప్తంగా

సీపీఎం మున్సిపల్ కమిటీ కార్యదర్శిగా కరుణాకర్



చౌటుప్పల్ : సీపీఎం మున్సిపల్ కమిటీ కార్యదర్శిగా పట్టణ కేంద్రానికి చెందిన గోశిక కరుణాకర్ ఎన్నికయ్యారు. పట్టణ కేంద్రంలో జ రిగిన మహాసభలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నా రు. సభ్యులుగా ఎండీ.పాష, బండారు నర్సింహ, దండ అరుణ్‌కుమార్, గోపగోని లక్ష్మణ్, ఆకుల ధర్మయ్య, అవ్వారు రామేశ్వరి, బత్తుల దాసు, ఉష్కాగుల శ్రీనివాస్, ఎండీ.ఖయ్యూం , పర్నె ధర్మారెడ్డి, చింతకింది శారద, తొర్పునూరి మల్లేశం, ఎండీ.రేష్మ ఎన్నికయ్యారు.

గర్భిణులపై ప్రత్యేక శ్రద్ధ చూపాలి

రాజాపేట : గర్భిణులపై ప్రత్యేక శ్రద్ధ చూపాలని మెటర్నల్ హెల్త్, న్యూట్రిషన్ ప్రొగ్రాం అధికారి డాక్టర్ యశోద అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆస్పత్రిలో సూపర్‌వైజర్స్, ఎంపీహెచ్ఏలు, ఆశా కార్యకర్తలకు నిర్వహించిన రివ్యూ సమావేశంలో పాల్గొని మాట్లాడారు. సమావేశంలో డా క్టర్ భరత్‌కుమార్, హెచ్ఈ వసంత, విజయలక్ష్మి, ఎంపీహెచ్ఏలు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

17నుంచి రిలే దీక్షలు

చౌటుప్పల్ : దివ్యాంగుల కోసం ప్రకటించిన అన్ని పథకాలను అమలు చేయాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 17నుంచి 23వరకు కలెక్టరేట్ కార్యాలయాల ఎదుట రిలే నిరాహార దీక్షలు చేపట్టనున్నట్లు వికలాంగుల హక్కుల పోరాట సమితీ (వీహెచ్‌పీఎస్) జాతీయ కోర్‌కమిటీ వైస్ చైర్మన్ ఏ.రాంబాబు తెలిపారు. మంగళవారం పట్టణ కేంద్రంలో వీహెపీఎస్ ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. సమావేశంలో ధరణికోట నర్సింహ్మ, శంకర్, అయిలయ్య, ఎల్లారెడ్డి, షబ్బీర్, రమేష్, ధనుంజయ్, రూబేన్, రజిత, పద్మ, పాల్గొన్నారు.

ప్రభుత్వం ఆదుకోవాలి

చౌటుప్పల్ : ఆటో కార్మికులను ప్రభుత్వం ఆదుకోవాలి ఆటో యూనియన్ జేఏసీ మండల అధ్యక్షుడు పాండాల మల్లేష్ డిమాండ్ చేశారు. ఆటో కార్మికులకు ఇచ్చిన హామీ లను అమలు చేయాలని డిమాండ్ చేస్తూ ఆటో యూనియన్ జేఏసీ మంగళవారం పట్టణ కేంద్రంలోని జాతీయ రహదారిపై ఆటోలతో ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో మానుపాటి వెంకటేష్, బూడిద ఎట్టయ్య, కాసాని కుమార్, కోళ్ల శ్రీనివాస్, బండ సంజీవ, రాచకొండ సైదులు, లింగస్వామి, వెంకటేష్, గాలీబ్, మల్లయ్య, చంద్రం, ఇర్ఫాన్, రాఘవేంద్ర, స్వామి, శ్రీశైలం, గణేష్ పాల్గొన్నారు.

వ్యక్తిత్వ వికాసంపై అవగాహన

భూదాన్‌పోచంపల్లి : పట్టణ కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులకు మంగళవారం వ్యక్తిత్వ వికాసంపై అవగాహన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రముఖ వ్యక్తిత్వ వికాస నిపుణుడు డాక్టర్ ప్రీతి స్వరూప్ మాట్లాడుతూ విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను ఏర్పర్చుకుని వాటిని సాధించడానికి ఒత్తిడి లేకుండా మనోబలంతో ఉండాలన్నారు. కార్యక్రమంలో ఇన్‌చార్జ్ ప్రిన్సిపల్ హరిప్రసాద్, ఇస్తారి, సబ్ యూనిట్ ఆఫీసర్ మధన్‌మోహన్, మండల వైద్యాధికారిణి శ్రీవాణి, లక్ష్మణ్, కళాశాల స్టూడెంట్ కౌన్సిలర్ సంతోష్‌కుమార్ పాల్గొన్నారు.

పాఠశాల తనిఖీ

రాజాపేట : మండలంలోని పాముకుంట ఉన్నత పాఠశాలను మంగళవారం మండల ప్రత్యేక అధికారి శ్యాంసుందర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు. అమ్మ ఆదర్శ పాఠశాలల ద్వారా చేపట్టిన అభివృద్ధి పనులను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ దామోదర్, ఎంపీఓ కిషన్, ఎంఈఓ చందా రమేష్ తదితరులు పాల్గొన్నారు.

దోనూరి రత్నారెడ్డికి నివాళి

సంస్థాన్ నారాయణపురం: మండలంలోని కొత్తగూడెం గ్రామంలో సీపీఎం నాయకుడు దోనూరి రత్నారెడ్డి వర్ధంతిని మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగ ఆయన విగ్రహానికి, చిత్రపటానికి పలువురు నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సీపీఎం జిల్లా కమిటీ సభ్యుడు జీ.శ్రీనివాస్‌చారి, రాచకొండ కృష్ణ, చెరుకుపల్లి నర్సింహ, దోనూరి బుచ్చిరెడ్డి, కొమ్ము మల్లేష్, ఉడుత గాలయ్య, లక్ష్మారెడ్డి, భాస్కర్‌రెడ్డి, బజారు, సత్తయ్య, నర్సింహపాల్గొన్నారు.

జంపాల చంద్రశేఖర్‌కు..

భూదాన్‌పోచంపల్లి : మండలంలోని దేశముఖిలోని బీసీ గురుకుల పాఠశాల ఆవరణలో ప్రగతిశీల యువజన సంఘం ఆధ్వర్యంలో మంగళవారం విప్లవవీరుడు జంపాల చంద్రశేఖర్ వర్ధంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ప్రగతిశీల కార్యదర్శి పగుడాల శివ, కొలను మోహన్‌రెడ్డి, ప్రిన్సిపల్ నాగభూషణంచారి, అధ్యాపకులు శ్రీనివాస్, వసంత, వెంకటేశ్ తదితరులు పాల్గొన్నారు.

ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దే బాధ్యత గురువులదే

రామన్నపేట : విద్యార్థులను ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దే బాధ్యత గురువులదేనని గురుకుల విద్యాలయాల సంస్థ కార్యదర్శి సీహెచ్ రమణకుమార్ అన్నారు. మంగళవారం జనంపల్లి బాలికల గురుకుల పాఠశాలలో ఇటీవల ఉద్యోగ విరమణ పొందిన సురభి జీవనలత సన్మాన కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. అరంతరం జీవనలత దంపతులను సన్మానించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ సెక్రటరీ సీఎస్ ప్రసాద్, ప్రిన్సిపాల్ రాజా, తాజా మాజీఎంపీటీసీ వేమవరపు సుధీర్‌బాబు పాల్గొన్నారు.

రైతులకు ఇచ్చిన హామీల అమలులో విఫలం


ఆలేరురూరల్: డిప్యూటీ తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేస్తున్న బీజేపీ నాయకులు

ఆలేరురూరల్ : ఎన్నికల ముందు రైతులకు ఇచ్చిన హామీల అమలులో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని బీజేపీ ఆలేరు మండల, పట్టణ అధ్యక్షులు పూజారి కుమారస్వామి, నంద గంగేష్ అన్నారు. బీజేపీ కిసాన్ మోర్చా ఆధ్వర్యంలో మంగళవారం తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. అనంతరం డిప్యూటీ తహసీల్దార్ అశోక్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో కిసాన్ మోర్చా జిల్లా అధికార ప్రతినిధి బందెల సుభాష్, ఆంజనేయులు, జహంగీర్, కృష్ణ, దశరథ, భోగ శ్రీనివాస్, లక్ష్మి, మల్లయ్య, రాజు, రవి, మధు, వెంకటేష్, శ్రీకాంత్ పాల్గొన్నార్రు.

రాజాపేట : ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని బీజేపీ మండల అధ్యక్షుడు దాచపల్లి రాజు అన్నారు. మంగళవారం బీజేపీ కిసాన్ మోర్చా మండల అధ్యక్షుడు మెండు భగవాన్‌రెడ్డి ఆధ్వర్యంలో తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. తహసీల్దార్ దామోదర్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు బూర్గు సంతోష్‌రెడ్డి, ఎర్రగోకుల వినోద్, శ్రీని వాస్‌నాయక్, శ్రీనివాస్, మార్క శివ, పబ్బోజు శ్రీధర్, ప్రసాద్,సిద్దులు పాల్గొన్నారు.

బొమ్మలరామారం :రైతులకు ఇచ్చిన హామీల అమలులో ప్రభుత్వం విఫలమైందని బీజేపీ కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షుడు ఫక్కీరు రాజేందర్ రెడ్డి అన్నారు. ధాన్యం కొనుగోలు వేగవంతం చేయాలని కోరుతూ బీజేపీ కిసాన్ మోర్చా ఆధ్వర్యంలో మంగళవారం తహసీల్దార్ శ్రీనివాస్‌రావుకు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షుడు చిమ్ముల రవీందర్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ క్యావ ఈశ్వర్ గౌడ్, రవీందర్ రెడ్డి, ఎల్లా గౌడ్, గోపాల్ గౌడ్,చీర గణేష్,గుర్రం ప్రవీన్ రెడ్డి, గోపాల్, బాల్‌రాజ్ పాల్గొన్నారు.

ఆత్మకూరు(ఎం): ధాన్యం కొనుగోలు కేంద్రాలను వెంటనే ప్రారంభించాలని కోరుతూ బీజేపీ కిసాన్ మోర్చా ఆధ్వర్యంలో మంగళవారం తహసీల్దార్ రవికుమార్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షుడు గజరాజు కాశీనాథ్, కిసాన్ మోర్చా మండల అధ్యక్షుడు అంబోజు అంజయ్య, రాష్ట్ర నాయకుడు బొట్టు అబ్బయ్య, జిల్లా ఉపాధ్యక్షుడు పాండురంగారెడ్డి, నాయకులు బొబ్బల ఇంద్రారెడ్డి, మజ్జిగ నరేష్, ప్రశాంత్, మేడి సాగర్, లోడి వెంకటయ్య, యాస వెంకట్‌రెడ్డి, పరకాల రాంబాబు పాల్గొన్నారు.

భువనగిరిరూరల్ : ధాన్యం కొనుగోలు కేంద్రాలను వెంటనే ప్రారంభించాలని డిమాండ్ చేస్తూ బీజేపీ పట్టణ, మండల కమిటీ ఆధ్వర్యంలో మంగళవారం తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. కార్యక్రమంలో కిసాన్ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పడమటి జగన్మోహన్‌రెడ్డి, పార్టీ పట్టణ, మండల కమిటీ అధ్యక్షుడు రత్నపురం బలరాం, సురేష్‌రెడ్డి, నాయకులు శ్యాంసుందర్‌రెడ్డి, వినోద్, వెంకట్, నరాల శ్రీనివాస్, మాటూరి అనిల్, మాణిక్యంరెడ్డి, వల్దాస్ రాజు కాల బైరవ, లక్ష్మణ్, బాలశంకర్, మల్లికార్జున్ తదితరులు పాల్గొన్నారు.

దళారులను నమ్మి రైతులు మోసపోవద్దు


కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్, డీసీసీబీ మాజీ చైర్మన్


మోత్కూరు : ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న నాయకులు

యాదగిరిగుట్ట రూరల్: రైతులు దళారులను నమ్మి మోసపోవద్దని.. ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లోనే తమ ధాన్యాన్ని అమ్ముకుని మద్దతు ధరను పొందాలని ఆలేరు మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ చైతన్య రెడ్డి, డీసీసీబీ మాజీ చైర్మన్ గొంగిడి మహేందర్ రెడ్డి అన్నారు. మండలంలోని వంగపల్లి గ్రామంలో పీఏసీఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని మంగళవారం వారు ప్రారంభించారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ చీర శ్రీశైలం, మదర్ డైరీ చైర్మన్ కళ్లెపల్లి శ్రీశైలం , కాంగ్రెస్ మండల అధ్యక్షుడు కానుగు బాలరాజ్ గౌడ్, కొక్కల కొండ అరుణ్కు శ్రీను, రమేష్, గుర్రం బాలస్వామి, అచ్చిన క్రిష్ణస్వామి, కానుగు బొట్టు రాజు గౌడ్, అనిల్ గౌడ్, బీరయ్య పాల్గొన్నారు. దూబల విజయలక్ష్మి,గోలిపల్ల కృష్టారెడ్డి, వెంకటేష్ గౌడ్, రఘు యాదవ్, శశిధర్ రెడ్డి, భూపాల్ రెడ్డి, రామకృష్ణ, ఎండీ కలీమ్ పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం

మోత్కూరు : మండలంలోని పాలడుగు గ్రామంలో శ్రీ మత్స్యగిరి రైతు ఉత్పత్తిదారుల సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆ సంఘం అధ్యక్షుడు వల్లపు సైదులు మంగళవారం ప్రారంభించారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ మత్రిపల్లి యాదయ్య, సీఈవో నర్సింహచారి, మాధవి, గోవిందు, బక్కయ్య, మత్స్యగిరి, ప్రభాకర్, మచ్చగిరి, ముత్తయ్య పాల్గొన్నారు.

బొమ్మలరామారం : ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని భువనగిరి మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బైసు రాజేష్ అన్నారు. మండలంలోని ప్యారారంలోని గ్రామీణ మహిళ మండలి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని మంగళవారం పీఏసీఎస్ చైర్మన్ గూదే బాల్ నర్సింహతో కలసి ప్రారంభించారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ డైరెకర్లు దేశెట్టి చంద్రశేఖర్,జీఎంఎం అధ్యక్షురాలు

ధాన్యం కొనుగోళ్లు వేగవంతం చేయాలి

చౌటుప్పల్ రూరల్: ధాన్యం కొనుగోళ్లు వేగవంతం చేయాలని చౌటుప్పల్ సింగిల్‌విండో చైర్మన్ చింతల దామోదర్‌రెడ్డి అన్నారు. మండలంలోని పంతంగి, నేలపట్ల, అంకిరెడ్డిగూడెం, మందోళ్లగూడెం, గుండ్లబావి, ఎస్.లింగోటం గ్రామాల్లో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలను మంగళవారం ఆయన పరిశీలించారు. ఆయన వెంట సీఈఓ ఎరుకల రమేష్,సింగిల్‌విండో వైస్ చైర్మన్ చెన్నగోని అంజయ్య, డైరెక్టర్లు ,రైతులు ఉన్నారు.

నాణ్యమైన ధాన్యం తీసుకురావాలి

మోత్కూరు : రైతులు కొనుగోలు కేంద్రాలకు నాణ్యమైన ధాన్యం తీసుకొచ్చి ప్రభుత్వం నిర్ణయించిన మద్దతు ధరను పొందాలని ఆలేరు ఏడీఏ పద్మావతి అన్నారు. మోత్కూరు సింగిల్‌విండో ఆధ్వర్యంలో వ్యవసాయ మార్కెట్ ఆవరణలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని మంగళవారం ఆమె పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రైతులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా కొనుగోలు కేంద్రం నిర్వాహకులు కొనుగోళ్లు చేపట్టాలన్నారు. ఆమె వెంట సింగిల్‌విండో చైర్మన్ పేలపూడి వెంకటేశ్వర్లు, వ్యవసాయ అధికారి వడ్డేమాను కీర్తి, సింగిల్‌విండో సీఈవో వరలక్ష్మి, ఏఈఓ టి.గోపినాథ్, సిబ్బంది పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోలు కేంద్రం పరిశీలన

ఆత్మకూరు(ఎం): మండలంలోని సర్వేపల్లి గ్రామంలో ఐకేపీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని తహసీల్దార్ వి. రవికుమార్ మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా రైతులతో మాట్లాడి వారి సమస్యలు తెలుసుకున్నారు. ఆయన వెంట ఆర్ఐ మల్లిఖార్జునరావు, పలువురు సిబ్బంది ఉన్నారు.

చౌటుప్పల్ : రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ధాన్యం కొనుగోలు చేస్తామని సింగిల్‌విండో చైర్మన్ చింతల దామోదర్ రెడ్డి తెలిపారు. చౌటుప్పల్ వ్యవసాయ మార్కెట్ యార్డు , తాళ్లసింగారం గ్రామంలోని ధాన్యం కొనుగోలు కేంద్రాలను మంగళవారం ఆయన సందర్శించారు. ఆయన వెంట సీఈవో ఎరుకల రమేష్, రైతులు ఉన్నారు.

బీజేపీ సభ్యత్వ నమోదును ముమ్మరం చేయాలి


సమావేశంలో మాట్లాడుతున్న పాశం భాస్కర్

వలిగొండ :బీజేపీ సభ్యత్వ నమోదును ముమ్మరం చేయాలని ఆ పార్టీ జిల్లా అధ్యక్షుడు పాశం భాస్కర్ అన్నారు. మంగళవారం మండలకేంద్రంలోని పార్టీ కార్యాలయంలో నిర్వహించిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ ప్రతి గ్రామంలో ఇంటింటికీ తిరిగి విధిగా బీజేపీ సభ్యత్వం అందజేయాలన్నారు. ఈ కార్యక్రమంలో చందా మహేందర్ గుప్తా, ఏలే చంద్రశేఖర్, బోళ్ల సుదర్శన్, రాచకొండ కృష్ణ, దంతూరి సత్తయ్య గారు, రాస వెంకట్, రాధారావు మల్లేశం,మందుల నాగరాజు, వెంకటేష్,బుంగమట్ల మహేష్, కొత్త రామచంద్రం, మందాడి రంజిత్ రెడ్డి, పబ్బా రమేష్, పిన్నింటి నరేందర్ పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రాల హక్కులను కాలరాస్తున్న కేంద్రం


సమావేశంలో మాట్లాడుతున్న సీపీఎం జిల్లా కార్యదర్శి ఎండీ జహంగీర్

భూదాన్‌పోచంపల్లి : జమిలి ఎన్నికల పేరుతో రాష్ట్రాల హక్కులను కాలరాసేందుకు కేంద్రం కుట్ర చేస్తుందని సీపీఎం జిల్లా కార్యదర్శి ఎండీ జహంగీర్ అన్నారు. మంగళవారం మండలంలోని దోతిగూడెం గ్రామంలో సీపీఎం 8వ మండల మహాసభను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆ పార్టీ జెండాను ఆవిష్కరించారు. అనంతరం ఇటీవల మృతిచెందిన సీపీఎం నేత ఏచూరి సీతారాంకు నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ జమిలి ఎన్నికలకు సీపీఎం వ్యతిరేకిస్తుందన్నారు. మహిళలు, యువతులపై పెరుగుతున్న అత్యాచారాలను అరికట్టడంలో రాష్ట్ర ప్రభుత్వం విఫలమైందన్నారు. పూర్తి స్థాయిలో రైతు రుణమాఫీ అమలు చేయాలని, ఇందిరమ్మ ఇల్లు ఇవ్వాలన్నారు. ఈ నెల 9న చౌటుప్పల్‌లో 3వ జిల్లా మహా సభల సన్నాహక సమావేశాన్ని నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కమిటీ సభ్యుడు కొండమడుగు నర్సింహ, భట్టుపల్లి అనురాధ, జిల్లా సీనియర్ నాయకుడు గూడురు అంజిరెడ్డి, మండల కార్యదర్శి పగిళ్ల లింగారెడ్డి, కోట రాంచంద్రారెడ్డి, మండల కార్యదర్శివర్గ సభ్యులు ప్రసాదం విష్ణు, మంచాల మధు, నాయకులు గుర్రం రామచంద్రారెడ్డి, బుచ్చిరెడ్డి, అందెల జ్యోతి, గంటపాక శివ, ఈర్లపల్లి ముత్యాలు, ముద్దం సత్తయ్య, నెల్లికంటి జంగయ్య, పత్తి భిక్షపతి, లాలయ్య, కోట రమేశ్, కల్కూరి భిక్షపతి, కిషన్, సాయినాథ్, నోముల కృష్ణారెడ్డి, రేణుక, రామేశ్వరీ, కలమ్మ, అమృత, పుష్పలత, మల్లారెడ్డి, పద్మారెడ్డి పాల్గొన్నారు.

అనుమానాలను నివృత్తి చేయాలి

చౌటుప్పల్ : కులగణనపై ప్రజల్లో ఉన్న అనుమానాలను నివృత్తి చేయాలని మున్సిపల్ చైర్మన్ వెన్‌రెడ్డి రాజు, మాజీ ఎంపీపీలు చిలుకూరి ప్రభాకర్ రెడ్డి, తాడూరి వెంకట్‌రెడ్డిలు అన్నారు. మున్సిపాలిటీ పరిధిలోని లక్కారం గ్రామంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మంగళవారం కులగణనపై మున్సిపాలిటీ, మండల నాయకులు, కార్యకర్తలకు వేర్వేరుగా అవగాహన సదస్సులు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. కార్యక్రమాల్లో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఆకుల ఇంద్రసేనారెడ్డి, మున్సిపల్ కమిటీ అధ్యక్షుడు సుర్వి నర్సింహ గౌడ్, మండల అధ్యక్షుడు బోయ దేవేందర్, కౌన్సిలర్ కొరగోని లింగస్వామి, నాయకులు పబ్బు రాజు, చింతల వెంకట్‌రెడ్డి, పిల్లలమర్రి శ్రీనివాస్, గుండు మల్లయ్య, ఎండి.హన్నుభాయ్, బొంగు జంగయ్య, ఎండి.రఫీ, రావుల స్వామి, కేతరాజు అచ్చయ్య, పందుల రాజేష్, ఆవుల ఏసు, దయాకర్‌రెడ్డి, వెంకటేష్, నర్సింహ పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

సంక్షిప్త సమాచారం

ఏబీవీపీ కమిటీ ఎన్నిక

యాదగిరిగుట్ట: పట్టణ కేంద్రంలో మంగళవారం ఏబీవీపీ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా యాదగిరిగుట్ట పట్టణ నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. పట్టణ కార్యదర్శిగా అరవింద్ ఎన్నికయ్యారు. కార్యక్రమంలో ఏబీవీపీ నల్లగొండ విభాగ్ కన్వీనర్ సుర్వి మణికంఠ, యలమల దీపక్, కార్తీక్, శివ పాల్గొన్నారు.

విద్యార్థులకు షూ పంపిణీ

వలిగొండ : మండల కేంద్రంలోని ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు మంగళవారం మార్నింగ్ వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో షూ పంపిణీ చేశారు. కార్యక్రమంలో అసోసియేషన్ సభ్యులు రవీంద్ర, బచ్చు శ్రీనివాస్, శ్రీనివాస్,నాగేల్లి వలి,పోలేపాక బిక్షపతి, వంగరి రమేష్, స్వామి పాల్గొన్నారు.

కరపత్రం విడుదల

చౌటుప్పల్ రూరల్: మండలంలోని జైకేసారం గ్రామంలో డీవైఎఫ్ఐ జిల్లా రెండో మహాసభలకరపత్రాలను మంగళవారం డీవైఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు పల్లె మధుకృష్ణ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు బోదాసు నరేష్, నాయకులు పల్లె శివకుమార్,బోదాసు వెంకటేశం,బోడిగే సైదులు,వనం విజయ్‌కుమార్,అనిల్‌కుమార్,రాకేష్,లింగస్వామి, లింగస్వామి పాల్గొన్నారు.

డీవైఎఫ్ఐ మండల అధ్యక్షుడిగా యాదగిరి

వలిగొండ : మండలకేంద్రంలో మంగళవారం డీవైఎఫ్ఐ మండల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా డీవైఎఫ్ఐ నూతన కమిటీని ఎన్నుకున్నారు. మండల అధ్యక్షుడిగా ధ్యానబోయిన యాదగిరి, కార్యదర్శిగా కవిడే సురేష్ ఎన్నికయ్యారు. ఈ ఈ కార్యక్రమంలో మధు, దేశపాక బాబు, ఆకుల రాజు, భీమరాజు, శ్రీకాంత్, గణేష్, శంకరాచారి, ప్రశాంత్, శ్రీకాంత్, సతీష్, మహీద్ పాల్గొన్నారు.

స్టోన్ క్రషర్‌పై చర్య తీసుకోవాలి

బొమ్మలరామారం : నిబంధనల పాటించని మండలంలోని మర్యాలలో గల బాలాజీ స్టోన్ క్రషర్‌పై చర్య తీసుకోవాలని డిమాండ్ చేస్తూ సీపీఐ మండల కార్యదర్శి అన్నెమైన వెంకటేష్ ఆధ్వర్యంలో మంగళవారం తహసీల్దార్ శ్రీనివాస్‌రావుకు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఆనంద్, జ్యోతి, బాలకృష్ణ, భారతమ్మ పాల్గొన్నారు.

కాంగ్రెస్ సేవాదళ్ నియోజకవర్గ అధ్యక్షుడిగా భూమండ్ల బంగారి

మోటకొండూర్: కాంగ్రెస్ సేవాదళ్ నియోజకవర్గ అధ్యక్షుడిగా మోటకొండూర్ మండల కేంద్రానికి చెందిన భూమండ్ల బంగారిని నియమిస్తూ కాంగ్రెస్ సేవాదళ్ రాష్ట్ర అధ్యక్షులు మద్దెల జితేందర్ మంగళవారం హైదరాబాద్‌లో నియామకపత్రాన్ని అందజేశారు. ఆయన వెంట జిల్లా సేవాదళ్ అధ్యక్షులు సామల రవీందర్, బాలరాజు, రాష్ట్ర కోఆర్డినేటర్ సుబ్బూరి శ్రీనివాస్, సిరబోయిన మల్లేష్ యాదవ్, బుగ్గ శ్రీశైలం తదితరులు ఉన్నారు.

కార్మికులకు అండగా ఐఎన్‌టీయూసీ

సంస్థాన్ నారాయణపురం: కార్మికులకు అండగా ఐఎన్‌టీయూసీ నిలస్తుందని ఐఎన్‌టీయూసీ జిల్లా ఉపాధ్యక్షుడు కరెంటోత్ ప్రజ్ఞనాయక్ అన్నారు. మండలంలోని పుట్టపాక గ్రామంలో మంగళవారం ఐఎన్‌టీయూసీ మండల సమావేశం నిర్వహించారు. సమావేశంలో గ్రామ అధ్యక్షుడు నడికూడి లింగయ్య, నాయకులు నోముల మాధవ్‌రెడ్డి, రాచకొండ లింగస్వామి, మండల అధ్యక్షుడు దొల గణేష్, పులమోని శంకర్, వంగూరి శ్రీను, గోపరాజు మల్లేష్, సత్తయ్య, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

ఈషా ఫౌండేషన్ సేవలు అభినందనీయం

ఆత్మకూరు(ఎం): ఈషా ఫౌండేషన్ సేవలు అభినందనీయమని మాజీ సర్పంచ్ జన్నాయికోడె నగేష్ అన్నారు. ఈషా ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించ తలపెట్టిన గ్రామీణ క్రీడా స్ఫూర్తి వేడుకలపై మంగళవారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో పౌండేషన్ ప్రతినిధులు స్వప్న, శశాంక్, మాధవి, మల్లేశం గౌడ్, కోరె మల్లేష్, మురళీ కృష్ణ, గుండెగాని కిరణ్, మజ్జిగ నరేష్, యాస సుభాష్‌రెడ్డి, సతీష్ పాల్గొన్నారు.

నూతన కార్యవర్గం ఎన్నుకోవాలి

భువనగిరి : పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల పూర్వ విద్యార్థుల సంఘం నూతన కార్యవర్గాన్ని ఎన్నుకోవాలని పలువురు సంఘం సభ్యులు కోరారు. మంగళవారం పట్టణంలోని ప్రభుత్వ బాలురు జూనియర్ కళాశాల ఆవరణంలో ఆ పాఠశాల పూర్వ విద్యార్థుల సంఘం కార్యవర్గ సమావేశం నిర్వహించారు. సమావేశంలో సంఘం ఉపాధ్యక్షుడు మంచికంటి వెంకటేశ్, ప్రధాన కార్యదర్శి శెట్టి బాలయ్య, కోశాధికారి ప్రసాద్, కార్యవర్గ సభ్యులు రమేష్, కిష్టయ్య, పిన్నపురెడ్డి భూపాల్, కందాడి కృష్ణారెడ్డి, మల్లేష్ పాల్గొన్నారు.

పంటల సాగు వివరాల నమోదు తప్పనిసరి

ఆత్మకూరు(ఎం): రైతులు తప్పనిసరిగా పంటల సాగు వివరాల నమోదు చేయించుకోవాలని ఆలేరు ఏడీఏ పద్మావతి అన్నారు. మంగళవారం మండలంలోని రాఘవాపురంలో కొనసాగుతున్న పంటల సాగు వివరాల నమోదు ప్రక్రియను పరిశీలించారు. కార్యక్రమంలో ఏఈఓ సరిత ఉన్నారు.

రోడ్డు పనులు పూర్తి చేయాలని రాస్తారోకో


రాస్తారోకో చేస్తున్న బీజేపీ, టీడీపీ నాయకులు

చౌటుప్పల్ : పట్టణ కేంద్రంలోని మార్కండేయ దేవాలయం నుంచి తాళ్లసింగారం క్రాస్‌రోడ్ వరకు అసంపూర్తిగా ఉన్న బీటీ రోడ్డు పనులను పూర్తిచేయాలని డిమాండ్ చేస్తూ బీజేపీ, టీడీపీల ఆధ్వర్యంలో మంగళవారం అసంపూర్తి రోడ్డుపై బైఠాయించి రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా బీజేపీ మున్సిపల్ ఫ్లోర్‌లీడర్ పోలోజు శ్రీధర్‌బాబు, టీడీపీ మునుగోడు అసెంబ్లీ కన్వీనర్ బడుగు లక్ష్మయ్య మాట్లాడుతూ రోడ్డు పనుల్లో భాగంగా కంకరపోసి ఏడాది గడుస్తున్న ఇప్పటికీ పనులు పూర్తి కాకపోవడంతో ఇబ్బందులు ప్రయాణికులకు ఇబ్బందులు ఎదురవుతున్నాయన్నారు. కార్యక్రమంలో బీజేపీ, టీడీపీ పట్టణ అధ్యక్షుడు కంచర్ల గోవర్ధన్‌రెడ్డి, సుంకరి జంగయ్య, ముత్యాల భూపాల్‌రెడ్డి, గుజ్జుల సురేందర్‌రెడ్డి, వెంకటేశం, వనం ధనుంజయ్య, గోశిక పురుషోత్తం, వర్కాల వెంకటేశం, నల్ల పర్వతాలు, సిలివేరు రాజు, యాట వెంకటేశం, పి.గోవిందాచారి, గోశిక పాండు, నరహరి పాల్గొన్నారు.

ఇంటర్ పరీక్ష ఫీజులు పెంచొద్దు

బొమ్మలరామారం : ఇంటర్ పరీక్ష ఫీజులను పెంచొద్దని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి లావుడియా రాజు అన్నారు. మండల కేంద్రంలో ఆదర్శ పాఠశాల, ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మంగళవారం నిర్వహించిన సభ్యత్వ నమోదులో ఆయన పాల్గొని మాట్లాడారు. కార్యక్రమంలో జగన్ నాయక్, వెంకటేష్, భరత్, శ్రీకాంత్, మల్లేష్, రాకేష్, సంతోష్ కుమార్, మకబ్ తదితరులు పాల్గొన్నారు.

అలుగుబెల్లి నర్సిరెడ్డిని గెలిపించాలని ప్రచారం


యాదగిరిగుట్ట రూరల్ : ప్రచారంలో పాల్గొన్న యూటీఎఫ్ నాయకులు

యాదగిరిగుట్ట రూరల్: వరంగల్-ఖమ్మం-నల్లగొండ ఉపాధ్యాయ నియోజకవర్గ ఎమ్మెల్సీగా అలుగుబెల్లి నర్సిరెడ్డిని మరోసారి గెలిపించాలని టీఎస్‌యూటీఎఫ్ రాష్ట్ర కమిటీ సభ్యుడు మెతుకు సైదులు కోరారు. మంగళవారం యాదగిరిగుట్ట మండలంలోని పెద్దకందుకూరు, గౌరాయపల్లి ఉన్నత పాఠశాలలో నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ విద్యా రంగ పరిరక్షణ, ఉపాధ్యాయ సంక్షేమం కోసం నర్సిరెడ్డి నిరంతరం కృషి చేశాడన్నారు. ఈ కార్యక్రమంలో యాదగిరిగుట్ట మండల శాఖ అధ్యక్షులు ఐలి హరిశంకర్, ప్రధాన కార్యదర్శి కంచుగట్ల వెంకన్న, సీనియర్ నాయకుడు నారాయణ, కృష్టారెడ్డి, బోమ్మగంటి బాలరాజు తదితరులు పాల్గొన్నారు.

చౌటుప్పల్ రూరల్: వరంగల్-ఖమ్మం-నల్లగొండ టీచర్స్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో టీఎస్ యూటీఎఫ్ బలపర్చిన అలుగుబెల్లి నర్సిరెడ్డిని గెలిపించాలని రాష్ట్ర ఆడిట్ కమిటీ కన్వీనర్ జాగటి జానయ్య అన్నారు. చౌటుప్పల్ మండలంలోని అంకిరెడ్డిగూడెం, పంతంగి, ఆరెగూడెం,కాట్రేవ్ గ్రామాల్లోని ప్రభుత్వ పాఠశాలల్లో మంగళవారం అలుగుబెల్లి నర్సిరెడ్డిని గెలిపించాలని ప్రచారం చేశారు. ఈ కార్యక్రమంలో యూటీఎఫ్ జిల్లా కార్యదర్శి వెంకట్‌రెడ్డి, పయ్యావుల భరత్, జగన్,ఎస్.పరమేష్ పాల్గొన్నారు.

పెన్షనర్ల సమస్యలు పరిష్కరించాలని వినతి

ఆలేరురూరల్ : పెన్షనర్లకు సంబంధించిన అనేక సమస్యలు పెండింగ్‌లో ఉన్నాయని వాటిని వెంటనే పరిష్కరించేలా చూడాలని టీపీపీఆర్‌పీఏ ప్రధాన కార్యదర్శి బొమ్మకంటి బాలరాజు అన్నారు. పలు డిమాండ్లతో కూడిన వినతిపత్రం మంగళవారం ఆలేరు పట్టణ కేంద్రంలోని ఎస్టీఓ కార్యాలయంలో ఎస్టీఓ శ్రీకట్టా శ్రీనివాస్‌లుకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఉ ద్యోగుల ఆరోగ్య పథకం) అమలులో లేదన్నారు. పెన్షనర్లకు రావాల్సిన డీఆర్(డేర్‌నెస్ రిలీఫ్) విడుదల చేయాలన్నారు. పెన్షనర్ల సమస్యలను ప్రభుత్వం పట్టించుకోవడం లేదన్నారు. కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి వీసం యాదగిరి, జిల్లా కమిటీ సభ్యులు గుండు జగన్మోహన్, మొగుళ్ల సుధాకర్‌రెడ్డి, రామచంద్రయ్య, ఆనందం, భారతమ్మ, క్రిస్టఫర్, సుజాత, సర్వేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

త్రిఫ్ట్ పథకాన్ని పునరుద్ధరించాలి

భూదాన్‌పోచంపల్లి: త్రిఫ్ట్ పథకాన్ని పునరుద్ధరించాలని కోరుతూ మంగళవారం పోచంపల్లి చేనేత కార్మిక సంఘం అధ్యక్షుడు అంకం పాండు ఆధ్వర్యంలో హైదరాబాద్‌లో రాష్ట్ర చేనేత, జౌళిశాఖ కమిషనర్ శైలజా రామయ్యర్‌ను కలిసి వినతిపత్రాన్ని అందజేశారు. కార్యక్రమంలో తడక రమేశ్, భూషన్, బొమ్మ హరిశంకర్, గణేశ్, సూ ర్యప్రకాశ్, భాస్కర్, శ్యామ్, రాజేశ్వరీ ఉన్నారు.

జాగ్రత్తలు తీసుకోవాలి

భువనగిరి రూరల్: పుట్టిన బిడ్డ విషయంలో జాగ్రత్తలు తీసుకోవాలని జిల్లా కుటుంబ సంక్షేమ అధికారి డాక్టర్ వీణా అన్నారు. మంగళవారం భువనగిరి మండలంలోని బొల్లేపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆమె సందర్శించి మాట్లాడారు. కార్యక్రమంలో డాక్టర్ యామిని, జిల్లా పబ్లిక్ హెల్త్ నర్సింగ్ ఆఫీసర్ సత్యవతి, సత్యనారాయణ పాల్గొన్నారు.